# తొంభైనాటి గోబాదంకాయ

జర్మన్ రచయిత
ఏబెర్‌హార్ట్ మెకెన్

అనువాదం
డాక్టర్ వి.యస్. శర్మ

ఆ దినమే నా జీవితఘట్టంలో సుదినం! దాన్ని సుదినం కాక మరేమని చెప్పాలి?

కథలు వినడమంటే నాకెంతో ఇష్టం. అందు ముఖ్యంగా మన పెద్దల జీవితగాథలు వినడమంటేనా? అప్పుడు వచ్చే ఉత్సాహాన్ని, ఉద్రేకాన్ని చిట్టిమాటలతో చెప్పడానికి వీలుంటుందా?... ఆ గాథల్లో ఎన్నెన్ని రహస్యాలు, మర్మాలు దాగివున్నాయి! వాటిని చక్కగా గ్రహించగల్గితే మన జీవిత దృక్పథమే పూర్తిగా మారిపోతుంది.

మా పాతస్కూలు స్నేహితుణ్ణి కలుసుకోడానికి వెళ్ళాను. నేనొక్కణ్ణే కాదు మా క్లాసులో చదివిన మిత్రులందరూ ఆ నాడు నా వెంట వచ్చారు. జర్మను విద్యాపద్ధతులు మన పద్ధతులకన్నా వేరైనవి. ఆ పద్ధతుల ప్రకారం విద్యార్థులందరూ క్రింది తరగతులనుండి పై తరగతుల వరకూ ఎంతో సులభంగా వెళ్ళవచ్చు. ప్రతి సంవత్సరమూ పరీక్షలు వుంటాయి. కాని వాటిలో అపజయం పొందేవారే వుండరు. క్రిందితరగతిలో ప్రవేశించినవారు ఆ దేశపు విశ్వవిద్యాలయపు ప్రవేశపరీక్షను (దీన్ని అబిట్యూర్ అంటారు) పూర్తిచేసేటంతవరకూ ఒక జట్టుగానే వుంటారు. విశ్వవిద్యాలయాల్లో చదివేకాలానా, సంసారయాత్రలో ప్రవేశించిన తర్వాతా సర్వసాధారణంగా కలుసుకొంటూ, పాతరోజులనాటి గాథల్ని స్మరించుకొంటూనే వుంటారు. ఇలా ఈ మిత్రుల్ని నియమిత సమయంలో కలుసుకోవాలని ముందే ప్లాను వేసుకొన్నాము.

ఆ రోజున మిత్రుని ఇంట్లో కూర్చున్నప్పుడు ఆ పాతదినాల ముచ్చట్లే మాకు జ్ఞాపకానికి వచ్చాయి. ఆ పూరి పాఠశాలలో ఎప్పుడు ప్రవేశించింది, అందరం కలిసి మెలిసి ఎన్నేండ్లు మా ఉపాధ్యాయులవద్ద చదివింది, ఇంతవరకూ మేమందరమూ ఎప్పుడెప్పుడు కలుసుకొన్నది ఎంతో ఉత్సాహంతో చర్చించుకొన్నాం. మేము విద్యాలయాన్ని వదలిపెట్టి వెళ్ళిన తర్వాత ఎన్నెన్నో కష్టపరంపరలను ఎదుర్కోవలసి వచ్చింది. యుద్ధం వచ్చింది. అది సాధారణపు యుద్ధమా? ఆ కాలంలో మేం పడ్డ యాతనను చెప్పదలచుకొంటే గుండె గుభిల్లుమని కొట్టుకొంటుంది. తర్వాత కొంతకాలానికి యుద్ధం ఆగిపోయింది. ఆ యుద్ధానంతరం మేం పడ్డ దుర్భరావస్థ ఇంతింత అని చెప్ప తరంగాదు. ఈ దుఃఖపూరితపు కాలంవల్ల మా జీవితపథమే పూర్తిగా మారిపోయింది. ఈ విషయాన్నే ఈనాడు మేమందరం మా మిత్రుణ్ణి కలుసుకొన్నప్పుడు తలపోశాం. మేం మాత్రమేనా ఈ అష్టకష్టాలను అనుభవించింది? మావంటివారెందరో వున్నారు ప్రతిచోటా, ప్రతి గ్రామంలో, ప్రతి పట్నంలో! వీరందరూ మావలె విద్యార్థిలోకాన్నుండే వెలువడ్డవారే! అంతదూరం ఎందుకు వెళ్ళాలి మరి? మేం చదివిన స్కూలులోనే, మాతోనే క్రింది క్లాసునుండి పై క్లాసువరకూ వచ్చినవారే ఎంతోమంది వున్నారు. వారెక్కడ వున్నారు మరి ఇప్పుడు?... ఎంత కులాసాగా మా చిన్నతనాలను గడిపాం! అందరికీ ఒకే భావాలు వుండేవి కాదు. మా మధ్యనే ఎన్నో అభిప్రాయభేదాలు వుండేవి. వాటిని ప్రతి విద్యార్థి సమర్థించుకోడానికి ఎంతో భగీరథ ప్రయత్నమూ చేశాడు. ఒక్క మాటలతోనే కాదు చేతులతోనూ కలబడుకొన్నాం. అంతేనా? అధునిక అస్త్రశస్త్రాలనూ ఆ దినాల్లో, ఆ తరగతుల్లో విచ్చలవిడిగా ప్రయోగించాం కూడా! ఆ సిద్ధాంతరాద్ధాంతాలు తాత్కాలికములే! అవి మా స్నేహభావానికేమాత్రం అడ్డురాలేదు.... మా స్కూలు భవనానికి వెనుక పెద్ద తోట వుండేది. ఆ తోటలోనే కాంటీన్ ఒకదాన్ని ఉపాధ్యాయులకోసం, విద్యార్థులకోసం పాఠశాలాధికార్లు నిర్మించారు. విరామకాలంలో మా మకాం ఆ కాంటీన్లోనే. మధ్యాహ్నకాలాన, సాయంకాలం ఇండ్లకు వెళ్ళటానికి ముందూ మా ఫలహారాన్ని, భోజనాన్ని ఇక్కడే చేసేవాళ్ళం. ఆ విరామకాలంలో మా విద్యాలయాన్ని గురించి, ఉపాధ్యాయులను గురించి, ...ఆ కాలపు దేశకాల పరిస్థితులను గురించి ఎన్నెన్నో కబుర్లను చెప్పుకొనేవాళ్ళం. అంతే కాదు. పాఠశాలను విడచిన తర్వాత విశ్వవిద్యాలయంలో చదువ వదలచింది, అటు పిమ్మట మా జీవితరథాన్ని ఏయే పంథాల్లో నడుపదలచింది — అన్ని విషయాలను గురించి ఎంతో ఉద్రేకంతో ముచ్చట్లను చెప్పుకొంటూ మా భవిష్యత్తుకు కావలసిన పథకాలను ఆ సమయంలోనే వేసుకొనేవాళ్ళం.... మా క్లాసులో ఎంతోమంది విద్యార్థులు వుండేవారు. వారందరూ ఇప్పుడు ఎక్కడవున్నారు! ఏం చేస్తున్నారు?... వారిలో కొందరు ఆ పెనుయుద్ధాగ్నికి ఆహుతులయిపోయారు. మరి కొందరు తమ ఆప్తబంధువులనూ, మిత్రులనూ ఆ యుద్ధపు విషవాయువులవల్లనే కోల్పోయి వుండవచ్చు. మిగిలినవారి సంగతో?... పాతకాలపునాటి ఆశయాలనే కార్యరూపాన పెట్టుకోడానికి ఏదో ఒక దరి చేరివుండాలి. పాతనాటి ఉత్సాహంతోనే జీవితయాత్రను గడుపుతూ వుండాలి....... మరికొందరూ వుంటారు. తప్పక వుంటారు. పనిపాటలు లేక, దేశదిమ్మరులై నిరుత్సాహపరులయి వుంటారు. అంతా దైవవిధి. దాన్ని మార్చడానికి మానవమాత్రులయిన మనకు ఏలా సాధ్యమవుతుంది?.......

మా మిత్రుని ఇంట్లో ఈలా పాతదినాల దృశ్యాలనూ, అప్పటినుండి ఇంతవరకు మా మా జీవితాల్లో గల్గిన మార్పులను గురించి చెప్పుకొంటూ కొంతసేపు కాలక్షేపం చేశాం. ...మా మిత్రుని ఇంటి వెనుక పెద్ద తోట వుంది. దానో హాయిగా కొంత కాలాన్ని గడపడానికి బయలుదేరాము.

★

ఈ తోట ఎంతో విశాలమయిన తోట. ఎన్నోరకాల ఫలవృక్షాలు అందులో వున్నాయి. ఇంటికి కావలసిన కూరగాయలను ఈ తోట ఆవరణంలోనే వేశారు. ఆ కూరగాయల పాదులూ చూడడానికి ఎంతో ఆనందంగా వున్నాయి.... ఆ తోటలో కూడా అటూ ఇటూ పచారుచేస్తూ, మా పాత కబుర్లనే చెప్పుకొంటూ కొంత కాలం గడిపాం.... ఈలా పచారుచేస్తూవుండగా మా దృష్టి అంతా ఒక పాదుమీదికి పోయింది. అది బాదంమొక్క పాదు. ఆ మొక్క చక్కగా పైకిలేచి వుంది. లేతాకులు. పాదు కెంతో జాగ్రత్తగా చూస్తున్నారు. మంచి ఎరువు వేశారు. గడ్డి గర్రా ఆ మొక్క చుట్టూ మాత్రం గుబురుగా రాకుండా చేయకుండా వుండడానికి కలుపుతీశారు. పాదుచుట్టూ ఇటుకముక్కలతో ఒక దడిని అమర్చారు. అది పెద్ద

# ఈ రాత్రి

ఈ నిశాంగన పెదవులపై
 ఎల నవ్వుల తులకింపులు
ఈ విశాల మేదినిపై
ఎగజిమ్మిన తెలికలువలు

మల్లెపూల కన్నులలో
మరులుగొల్పు వెన్నెలలో
గుండె క్రింది సందడిలో
గుబులొక్కన్న భావనలు.

మంద మంద పవనంలో
నులిగిపోవు నిట్టూర్పులు
సుందరాంగి భావనలో
సురిగిపోవు నీ కన్నులు.

దీపం కనుపించిన—కని
కోపింతు వదేమో కద
ఇరుగ పొరుగు నీడల కని
కరిగిపోవు నెందుల కవ!

అంచ రెక్క పరచినట్లె
పానుపు వలె ఈ ధాత్రి
ప్రియా ప్రగాఢ పరిరంభం
వలె చుట్టును ఈ రాత్రి.

 "సంపత్కుమార్"

తోట. నే నింతకుముందే చెప్పిన ప్రకారం రక రకాల పండ్ల చెట్లూ ఎన్నో వున్నాయి. ఈ చిన్ని ద్రాక్ష మొక్కను మీరు ఎందుకు నాటారు? దానిచుట్టూ ఇన్ని కట్టుదిట్టాలు ఎందుకోసం చేయవలసి వచ్చింది? దాన్ని చూచాక ఇదే మా సందేహం! ఏదయినా ఒక ఆలోచన మా బుర్రల్లో నుండీ వచ్చిందా, దాన్ని చక్కగా తెలుసుకొనే వరకూ వూరికే వుండే ఘటాలు కావు మావి! మా మిత్రుణ్ణే ప్రశ్నించాం-అతను దీనిమీద ఇంత శ్రద్ధ ఎందుకు చూపెట్టుతున్నాడో చెప్పమని!

మిత్రుడు దానిగురించి ఒకసారి నవ్వాడు. ఒక నిట్టూర్పు విడిచాడు. కొంతసేపు మౌనవ్రతాన్ని దాల్చాడు... అటు తర్వాత ఆ ద్రాక్ష మొక్క చరిత్రను చెప్పడానికి ఆరంభించాడు.

"మా తాతయ్యను మీరందరూ చూచే వుంటారనుకొంటాను" అని మిత్రుడు మొట్ట మొదట అన్నాడు.

మాలో కొంతమంది తలలు వూచారు. మా మిత్రుణ్ణి చిన్నప్పటినుండీ వాళ్ళకు తెలుసు. అతనంటే వాళ్ళ కెంతో ఇష్టం. స్కూలుకు సెలవులు వచ్చాయా, వాళ్ళ కాం ఎప్పుడూ మా మిత్రుని ఇంట్లోనే... ఆ ముసలాయన చాలా మంచివాడు. ఆ నెరసిన తలనూ, ఆ సుందరహాసాన్నీ, ఆ హాస్యాన్నీ వీళ్ళెలా మరచిపోగలుగుతారు?... ఆయన మరణించి ఎంతో కాలం కాలేదు.

"మా తాతయ్యకు అంత్య దినాల్లో కోరిక ఒక్కటే వుండేది. యుద్ధం త్వరితంగా ముగిసి పోవాలి. అలా ముగిసిపోయిందా సుదినాలు తిరిగి తప్పక వస్తాయి. అట్టి అదృష్టమే మనకు ప్రాప్తించిందా? నానా ప్రాంతాలకు చెదరి చెదరి అయిపోయిన తన బిడ్డలందరూ ఇంటికి చేరుకొంటారు. వారే ఈలా చేరగలిగారా, పాతికేళ్ళనాటి సుఖం, సంతోషం, ఆనందం శాంతి తిరిగి వస్తుందనే మా తాతయ్య వ్యూహాతి లూగేవాడు... ఆయన వాంఛ కొనసాగక ముందే మరణదేవత అకస్మాత్తుగా మా ఇంట్లో ప్రత్యక్షమై ఆయన్ను కబళించుకొని తన మార్గాన్నే వెళ్ళిపోయింది. మా ఇంట్లో ఇంత అకస్మాత్తుగా ఎవరూ మరణించినవారే లేరు. చనిపోయేటప్పటికి తాతయ్య వయస్సు తొంభైనాలుగేండ్లు. మా పెద్ద లందరూ శతవర్ష జీవులు. తానూ వారివలె వంద సంవత్సరాలూ పూర్తిగా నిండేవరకూ జీవిస్తానని తాతయ్య అనేవాడు. వయస్సులో పెద్దవాడవుతున్నా యౌవనోత్సాహం మరీ పెరిగిపోతూనే వుండేది. ఎంత ఓపిక! ప్రొద్దున్నే లేవాలి. యౌవనదశలో వలె రెండు మూడు మైళ్ళు షికారుకు వెళ్ళి రావాలి. ఇది ఒకటే కాదు! ఆయన దినచర్యలో ఏమాత్రం మార్పు వుండేది కాదు. విద్యార్థిగానున్న కాలంలో నేర్చుకొన్న పాటలనూ, పదాలనూ ఆ వృద్ధాప్యంలో సైతం ఎంత హృదయోల్లాసంతో పాడుతూ తన్మయు డయ్యేవాడు. సంగీతమంటే తాతయ్యకు తెగ వెర్రి. ఇంట్లోవున్న సంగీత వాద్యాలను నిరంతరం మీటితీరాలి. తాను పాడే పాటలకు చక్కని లయను ఇచ్చేదానికి-రెండే ఎండ్ల క్రితం ఫ్రెంచివారికి, జర్మనులకు హోరా హోరీగా జరిగిన యుద్ధంలో ఈయనా పాల్గొన్నాడు.

అది చలికాలం. భరింపరాని చలి... యుద్ధ రంగమంతా మంచుతో నిండివుంది... యుద్ధ దళాలు, ఆవైపునుండీ, ఈవైపునుండీ వచ్చి ఫ్రెంచి దేశంలో లీసాని నది సమీపాన కలుసుకొన్నాయి.

ఆ రణంలో జర్మనులు తాళుకోలేక పోయారు. వీరాధివీరులు ఎంతోమంది ఆ [illegible] ఒట్టున్నే హతులయ్యారు. తాతయ్యా అక్కడే వున్నాడు. ఆయన [illegible]. తనవలె పెద్ద దెబ్బలను తిన్నవారు మంచంమీద వున్నారు. అలా బాధపడుతూవున్నా వారి ధ్యాస అంతా ఇంటిమీదే! భార్యా బిడ్డలు, మనుమలు ఈ విపరీతపు చలి నెలా భరించుతూ వున్నారో? కడుపార తింటానికి తిండీ అయినా వున్నదో లేదో మరి? వాళ్ళలో తాతయ్య మినహా మరెవ్వరూ తిరిగి ఇంటికి రానేలేదు.


ఎలాగయితే నేం? తాతయ్య ఇంటికి చేరుకొన్నాడు. కాని ఆయన ఆ చలికాలంలో, ఆ యుద్ధరంగాన కంటబడి చూచిన బీభత్స దృశ్యాలను ఏలా మరచిపోగలుగుతాడు.

ఏలాగయితే నేం యుద్ధం ముగిసింది. గతాన్ని కొంతవరకు మరచిపోయి ప్రజాలోకం ప్రశాంతంగా జీవితయాత్రను నడపడానికి ముందంజ వేసింది. తాతయ్య నడి వయస్సులో వున్నప్పుడు మరొకసారి ఆ పిశాచం దేశంలో ప్రత్యక్షమయింది. నాలుగు సంవత్సరాల కాలం తన తాండవాన్ని చూపెడుతూ, మన దేశాన్నే కాదు, ప్రపంచాన్నంతా అల్లకల్లోలంతో నింపివేసింది... అది పోయాక దేశం బాగుపడుతుంది, ఇక యుద్ధాలు గిద్ధాలు మాకు మరవద్దు ప్రభో అనే ఆర్తనాదాలే ప్రతిచోటా. శాంతంగా జీవితకాలాన్ని నడుపుకోడానికి అందరూ వాంఛించారు. కాని అట్టి శాశ్వతంగా వాంఛ వుంటుందా?

యుద్ధాగ్నులు మరల నాలు ప్రక్కలా వ్యాపించాయి. పూర్వం తాతయ్య చూచిన యుద్ధాలూ, వాటి వైఖరే వేరు. ఈనాటి యుద్ధతాండవపు వైఖరి వేరు. తాతయ్య కనీ, వినీ అస్త్రశస్త్రాలను ఈనాటి యుద్ధనాయకులు యథేచ్ఛగా వాడారు. వాయూ విమా అనే తాగతనార్ని స్వేమాత్రియూ చూపెట్టకుండా వాటి పనినంతా అతి నవ్యంగా నెరవేర్చుకొన్నాయి. ఇక ఆ ఆకాశ విమానాల సంగతిని చెప్పాలా? రాత్రిళ్ళు వాటి దాడి చెలరేగిపోయింది. పగటిపూటల్లో ఆ పిశాచాల [illegible]. వాటి గర్జన మూడక తప్పింది కాదు. తాతయ్య అంత వృద్ధాప్యంలో వున్నా

ఆయన గుండె నిబ్బరాన్ని వుత్తమాటలతో చెప్పితే లాభం వుంటుందా మరి? యుద్ధదేవత ఈలా ప్రజాకోటినంతా పీల్చి పిప్పిచేస్తున్నా, ఆ దయ్యం త్వరలోనే అలసిపోతుంది. దాంతో తిరిగీ శాంతిదేవత ప్రసన్న మవుతుందని పిచ్చి ధైర్యంతో ఈ అయోమయాన్నంతా ఓర్చుకొన్నాడు. ఆ కాలంలో తాతయ్య తలదాచుకోడానికి వెళ్ళిన గ్రామంలోకి ఈ విమానాలు వచ్చాయి. ఆయన నివసించుతూవున్న ఇంటిమీదే బాంబులను విసిరివేశాయి. ఆ ఇల్లు తగలబడిపోయింది. ఇంట్లో వున్న పిల్లా జెల్లా ఈ బాంబుల వాత పడ్డారు. అదృష్టవశాత్తు తాతయ్య బయటపడ్డాడు. కాలినడకనే అహోరాత్రాలూ నడిచి, నడిచి కొంతకాలానికి ఈ ఇంటికి చేరుకొన్నాడు.

యుద్ధం హోరాహోరీగా జరుగుతున్నది. పెద్ద పెద్ద పట్నాలు, ఎన్నెన్నో ఫాక్టరీలు వగైరా అగ్నిపా లయ్యాయి. మధ్యతరగతి నగరాలకూ, గ్రామాలకూ ఈ గతే దాపురించింది. దాని తాండవాన్ని వర్ణించడానికి, దాని మూలకంగా పిల్లా జెల్లా పడ్డ అవస్థను చెప్పడానికి ఆరంభించానంటే నోజులు చాలవు. తాతయ్య ఆ రోజుల్లో ఎన్ని కష్టాలను—ఆ వృద్ధాప్యంలో అనుభవించవలసి వచ్చింది! ఇతరుల కయితే మతే పోయివుండేది. అయితే నేం? తాను అంత బాధపడుతున్నా ఎంత నిబ్బరంతో దీనినంతా ఎదుర్కొన్నాడు? జీవిత యాత్రలో మానవునికి ఇట్టి సంఘటనలు వస్తాయి. వాటిని ఎదుర్కోడానికే—అవును, వాటిని చవిమాడటానికే మానవుడు ఈ ప్రపంచాన పుట్టాడు; పెరిగాడు. వాటిని తప్పుకోడానికి అట్టి పరిస్థితుల్లో ఎలా సాధ్యమవుతుంది మరి? ఇవే మనలను గాఢాంధకారంలోకి లాగుకొనిపోతాయి. చీకటి, అంతా చీకటి! ఈ అంధకారంలోనుండి పైకి రావటానికి సూర్యకాంతి కావాలి. అదే సుఖాన్ని, శాంతిని, ఆనందాన్ని ప్రసాదించి మనుష్యుని అయోమయాన్ని పూర్తిగా కాకపోయినా, కొంత వరకయినా తొలగిస్తుంది. ఇప్పుడు చీకటే. పూర్తిగా లోకాన్నంతా ఈ చీకటే కప్పివేసింది. సూర్యాస్తమానమూ వుంటుంది. సూర్యభగవానుని పంథా అది. దాన్ని మన మెలా మార్చగలుగుతాం? దాంతో రాత్రి ప్రారంభ మవుతుంది. వెన్నెల రాత్రుళ్లు కొంతకాలం వుంటాయి. చీకటి రాత్రుళ్ళూ అటుతరాత వస్తాయి. ఈ చీకట్లో నడవటానికి దీపాలు వున్నాయి. అవి వున్నా లాభమేం? ఆ చీకటే అంత తీవ్రంగా అన్ని వైపులా విచ్చు విరిగి వ్యాపించుతూవుంటే తాతయ్య అనుకుంటుండేవాడు, ఈ దుర్భర



శ్రీ కె. వి. చలం (విద్యార్థి—తణుకు) సొంతంగా తయారుచేసిన కెమేరా
దీనితో చిన్న సైజు ఫోటోలు చక్కగా తీయవచ్చును

వాతావరణంలో—తానూ దానికి ఆహుతి అయిపోవలసిందేనని. అదీ దైవ విధే. దాని కోసం అది పోయింది, ఇది పోయింది అని కుంగిపోతుంటే, ఆ అయోమయావస్థలో నుండి బయటికి రాగలుగుతామా? ముందుకే నడవాలి సహనంతో, ఆనందంతో.

* * *

తాతయ్యకు తోటపనంటే ఎంతో సరదా. పై ప్రపంచంలో అలా వున్నా, తాతయ్య మాత్రం తన కాలాన్నంతా ఆ రోజుల్లో తోటలోనే గడిపేవాడు. ఇంట్లో వున్నవాడు ఆయన ఒక్కడే. తగిన పోషణ లేక తోట చెడిపోయివుంది. దాన్ని చక్కజేయటానికి పూనుకొన్నాడు. పాదులను చక్కజేసేవాడు. కొత్త బలాన్ని ఇప్పించేవాడు. మొలకలు పైకి తెప్పరిల్లుకొని వస్తుంటే, వాటి జీవితాన్ని తెగమింగడానికి సిద్ధమై వున్న గడ్డిని పెరికి వేసేవాడు. కొత్త ఎరువులను వేసి మొక్కలకు కొత్తబలాన్ని ఇప్పించేవాడు. ఈపనే ఆయనకు మనశ్శాంతి నిచ్చింది. ఆ పనిలో వున్నప్పుడే అనుకొనేవాడు, త్వరలో ఈ చీకటి పోతుంది. తప్పక పోతుంది. తిరిగీ అరుణోదయ మవుతుంది. ఈ మొక్కలు తెప్పరిల్లు కొంటున్నాయి. అదేమాదిరి భగవానుడు తప్పక ఈ లోకాన్ని రక్షించుతాడు. ఆయన కిరణాలే ప్రజాకోటి దుర్భరావస్థనంతా పటాపంచలు చేస్తుంది. ఆ పనిలో వున్నప్పుడు తాతయ్య ధ్యానమంతా ఈ అరుణోదయ కిరణాలను ఈ లోకానికి కావాలని వాంఛించడమే. మృత్యుదేవతవచ్చి ఆయన ప్రాణాలను బంధించనంత వరకూ తాతయ్య ఈ ధ్యాన సముద్రంలోనే మునిగిపోయాడు.

మిత్రుడు ఈలా కథను చెప్పుతూ ఎందుకో కొంచెంసేపు దాన్ని ఆపేశాడు. మే మాతన్ని అడిగింది ఆ బాదం మొక్కను గురించి. దానికి జవాబివ్వకుండా తాతయ్య కథను ఎందుకు చెప్పవచ్చాడా అని ఆశ్చర్యపడ్డాం.

అది ఎండాకాలం. మేం నిలుచున్న చోట భరింపరాని ఎండ. మా కండ్లమీదే సూర్య కిరణాలు పడి, మిత్రుని ముఖాన్ని చూడనివ్వడం లేదు. ఏమనుకొన్నాడో మరి మిత్రుడు కొంతసేపు బాదంమొక్క వంకే చూశాడు. దాంతో ధైర్యం వచ్చింది

కాబోలు! తిరిగి కథను చెప్పడానికి ఆరంభించాడు:

"నేను అన్నట్లు తాతయ్యకు ఆ వృద్ధాప్యంలో ఈ తోట పనంటే ఎంతో ఇష్టం. అదే కాదు? బాదంపప్పును తినడమంటే కూడా ఎంతో ఇష్టం. దాన్ని తినకపోతే ఏదో ఒక విధంగా వుండేవాడు. ఆ వయస్సులో ఆయన శరీర తత్వానికి ఈ ఆహారం ఏమాత్రం మంచిది కాదని ఆయనకూ తెలుసు... అలా తెలిసినా బాదం కాయల్ని ఒలిచి పప్పుతీసి బల్లమీద వుంచకపోతే, భోజనం ముందర కూర్చుండేవాడు కాదు. ఆయన ఇప్పుడు ఇంటికి పెద్ద. ఆయన ఈ కోర్కెను మేమెలా కొనసాగించకుండా వుండగల్గుతాం? భోజనానికి వచ్చేటప్పటికి బాదం కాయల బుట్టను భోజనాల బల్లమీదే తయారుగా వుంచేవాళ్ళం. బాదం కాయలమీద వున్నంత ధ్యాస మరి దేనిమీదా ఆయనకు వుండేది కాదు. బాదం కాయను తానే పగలగొట్టాలి. పప్పును జాగ్రత్తగా బయటికి తీయాలి. అప్పుడే ఆయనకు తృప్తి. అలా చేయకపోయినా, భోజనం ఏమాత్రం సహించేది కాదు. ఒకనాడు ఆమాటలూ, ఈమాటలూ చెప్తుతూ తాతయ్య అన్నాడు.... తాను మరణించాక, కొన్ని బాదం కాయలను తన సమాధిలో వుంచాలి అని తాతయ్యకు అంత్య కాలం రానే వచ్చింది. ఆయన కోరికను, ఆయన మరణించినా, ఆయన ఆత్మ తృప్తికోసం బాదం కాయలను—మంచి వాటిని—ఆయన ఇంతవరకూ చేస్తున్న ప్రకారమే, ఏరి, వాటిని సంచిలో నింపి, ఆయన శరీరంతో పాటు సమాధిలో వుంచాం.

తాతయ్య మరణించిన కొద్ది రోజులకే ఆయన తొంబయి నాలుగో జన్మదినం వచ్చింది. ఆ రోజున మా మామూలు సాంప్రదాయం ప్రకారం పెద్ద పూలదండను తయారుచేసి, ఆయన సమాధిమీద వుంచాం. బాదం కాయల సంచి నొకదాన్ని దానిమీద తాతయ్య కోరికను కొనసాగించడానికి వుంచాం కూడా! ఇవన్నీ వట్టి లాంఛనాలే కాదు.

ఆయన చనిపోయి కొంత కాలం అయింది. మేం సమాధిమీద భద్రంచేసి వుంచిన బాదం సంచి ఇప్పుడే స్థితిలో వుందో అనే వుబలాటంతో దాన్ని విప్పి చూచాం. కాయలు పగలగొట్టబడి వున్నాయి! మరి వాటి పప్పేది? నిజంగా ఈ దృశ్యాన్ని చూస్తున్నామా లేక కలను కంటున్నామా? తొంబై నాలుగు కాయల్ని లెక్కపెట్టే ఆయన జన్మదినాన సమాధిమీద వుంచాం. సంచిని గట్టిగా కట్టాం. దానికి వొక అట్టముక్కను కట్టి, దానిమీద తాతయ్య పేరూ, మా కృతజ్ఞతా వాక్యాలూ రాసి వుంచాం. ఆ రాత చెక్కు చెదరకనే వుంది. కాని దానిమీద ఆయన స్వదస్తూరీతో రాయబడ్డ అక్షరాలూ వున్నాయి. చచ్చిపోయిన మనిషి తాతయ్య. ఆయన ఎలా రాస్తాడు?

ఇంతవరకూ ఎంతో వుద్రేకంతో, వుత్సాహంతో చెప్తున్న తాతయ్య కథను తటాలున మిత్రుడు ఆపాడు. అతని గొంతు మూగబోయింది. శరీరం గడగడ వణుకుతున్నది. మాట రావడంలేదు.

ఆ దృశ్యాన్ని చూచేప్పటికి నా గుండెలు వేగంగా కొట్టుకొన్నాయి. ఇక మాకేం సంతోషం వుంటుంది మరి? విచార వదనాలతో అతని వంకే తదేక దృష్టితో చూడసాగాం. ఒకేఘాటుతో కండ్లనుండి నీరు. దాన్ని తుడుచుకొని, పోయిన ధైర్యాన్ని తిరిగి ఏదో విధంగా మా మిత్రుడు తెచ్చుకొన్నాడు.

ఆ బాదం మొక్కవైపు కొంతసేపు చూచాడు. అలా చూస్తూ ఏమనుకున్నాడో? మటుమాయమయిపోయిన వుత్సాహాన్నే తిరిగి మాపై పెట్టుతూ ఈలా అన్నాడు:

"సంచిలో తొంబయి నాలుగు కాయలను వుంచాం. ఎంతో శ్రద్ధతో లెక్కపెట్టే వుంచాం. తొంబయి మూడు కాయలు పగలగొట్టబడి వున్నాయి. తొంబయి నాలుగో కాయ! అది చెక్కుచెదరక వుంది! ఇక ఆ అట్టముక్కమీద ఆయన స్వదస్తూరీతోనే వ్రాయబడ్డ దాన్ని మీరు వింటే నిర్ఘాంతులై పోతారు!

"అయిపోయిందేదో అయిపోయింది. ఈ పాపిష్టి జీవితానికి తృప్తి అనేది ఎక్కడినుంచి వస్తుంది మరి? మీరందరూ నాపట్ల చూపెట్టుతున్న శ్రద్ధాభక్తులకు ఎంతో కృతజ్ఞుణ్ని. కాని ఏమాత్రం మరిచిపోకండి, మీ జీవిత ధర్మాన్ని, అందు ముఖ్యంగా భవిష్యత్తులో మీరు కొనసాగించవలసిన విద్యుక్త ధర్మాన్ని."

ఆ కాయను సంచిలోనుండి తీసి ఇంటికి తెచ్చాం. తాతయ్యకు, ఆ మూలనే కూర్చుండి కబుర్లు చెప్పడం ఎంతో సరదా. దాన్నే చక్కజేసి, పాదును తయారుచేశాం. దానిలోనే ఆ తొంబయి నాలుగో కాయను పూడ్చివేశాం.

ఇప్పుడు అలా పైకి వచ్చి మిన్నుల్నంతా ఆక్రమిస్తున్నట్లుగా చేస్తున్న ఈ బాదం మొక్క ఆ కాయలోనుండి అన్ని వాతావరణాలను తట్టుకొని పైకి వచ్చింది. దాన్నే ఎంతో జాగ్రత్తగా చూసుకొంటున్నాం. గొడ్డూ గోదా వచ్చి దాన్ని చెడగొట్టనీయకుండా ఇంత కట్టుదిట్టాలతో ఈ దడిని కట్టాం."

* * *

ఆ బాదం మొక్క దగ్గర ఎంతసేపు నిలుచున్నామో? మా నోటినుండి మాట రాదు.

మా మిత్రుని తాతయ్య తన మునిమనుమడు నాటి ఎంతో జాగ్రత్తతో పోషించుతున్న బాదం మొక్కను తన ప్రపంచంలో నుండే అవలోకించుతున్నాడు కాబోలు! ఆ స్వర్గవాసిపట్ల ఆనంద భాష్పాలను రాల్చుతూ కృతజ్ఞతను చూపెట్టుకున్నాడు కాబోలు!

ఈ కథను విన్నాక, ఆ మొక్కనే మనః దృక్పథంతో చూస్తున్నా, మేమిక అక్కడ ఎలా వుండగల్గుతాం మరి?

మిత్రునివద్ద సెలవు పుచ్చుకొని ఇంటిదోవ పట్టాం.

మేం నడుస్తున్న గ్రామవీధి పూర్వం పెద్ద గతుకుల దారి. ఆ యుద్ధమనే మహాభూతం తెచ్చిపెట్టిన వ్యథను ఆ ప్రక్క, ఈ ప్రక్క చూపేవన్ను. పూర్వం పెద్ద భాగాలు వుండేవి. అవన్నీ బాంబులకు ఆహుతి అయ్యాయి. వాటిని మరమ్మత్తు చేసుకోడానికి మనుష్య సాధ్యమా? వాటి స్థానాల్లో గాళ్ళు గప్పలు, ఎండకూ, వానకూ పెద్ద దెబ్బతింటూ కుప్పకూలిపోయిన ఇసుక కమ్మలు—సున్నపు, పెచ్చు కొన్ని, శిథిలాలు సగం కూలిపోయి వున్నాయి. ఏవో పుణ్యాలు, గిరాశ్రమాలు ఎలా అగ్నికి ఆహుతి అయ్యాయో! ఆ పాడు యుద్ధం నష్టం అయి ఎంతో కాలం అయినా, వాటి ఆనవాళ్ళు గుర్తులే వేయినోళ్ళతో, విచారవదనాలతో తమ భావాల్లోనే తమ కథనే చెప్పుకుంటున్నా నేను అనుకోవచ్చు.... ఆ గుడ్డి దేవతకు ఈ లోకములో సున్నవారు ఎంతోమంది తమ ప్రాణాలను సమర్పించుకొన్నారు.... అమూల్యమైన ఆ స్థిరాస్తుల వెన్నెముకను ఆ పాపిష్టి దేవత తాండవంలో భస్మం చేసిందో! ఈ దృశ్యాలన్నిటినీ మా దోవలో చూస్తూనే నడుస్తున్నాం.

ఈ గాళ్ళనూ, గప్పలనూ చూస్తూ వుంటే మా గుండెలు కొట్టుకుంటున్నాయి. ఆ దుర్భర అవస్థలో కూడా తాతయ్య నెలా మరిచిపోగలుతాం? అందులోనూ ముఖ్యంగా ఆయన అట్టమీద రాసిన వాక్యాలు ఎన్నిరూపాలతో, ఎంత తేజోవంతంగా ఆయన జీవిత తత్వాన్ని మనకు ప్రకటించుతున్నాయి?

"అయిపోయిందేదో అయిపోయింది. ఈ పాపిష్టి జీవితానికి తృప్తి అనేది ఎక్కడి నుండి వస్తుంది మరి? మీరందరూ నాపట్ల చూపెట్టుతున్న శ్రద్ధాభక్తులకు ఎంతో కృతజ్ఞుణ్ని. కాని ఏమాత్రం మరచిపోకండి, మీ జీవిత ధర్మాన్ని, అందు ముఖ్యంగా భవిష్యత్తులో మీరు కొనసాగించవలసిన విద్యుక్త ధర్మాన్ని."

ఆ దారి కిరుప్రక్కలా వున్న విషాద దృశ్యాలను చూస్తూ ఇంటికి చేరుకోటానికి గబగబ నడుస్తుంటే తాతయ్య సందేశం చెవుల్లో గింగురు మంటున్నది. ★